విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 12 మే 2024 8పేజీలు

## అభివృద్ధి కోసం ...

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### - సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు విజ్ఞప్తి

**విశాలాంధ్ర,- చిత్తూరు:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలం పాటు అధికారంలో ఉంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడమే కాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నించడమే కాకుండా ఎంతో మంది ప్రధాన మంత్రులు ప్రజల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేస్తే ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థల అన్నిటిని ప్రైవేట్ పరం చేస్తూ కోటీశ్వరులైన ఆదాని,అంబానీలకు కట్టబెట్టి 140 కోట్ల మంది ప్రజలకు మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, రాష్ట్రంలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనమే చేయడమే కాకుండా అప్పుల రాష్ట్రంగా మార్చి సంక్షేమ పేరుతో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తూ అభివృద్ధిని పక్కనపెట్టి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా రాష్ట్రాన్ని మాఫియా రాష్ట్రంగా మార్చడమే కాకుండా నిత్యవసరుల ధరలు మొదలుకొని కరెంట్ చార్జీలు, బస్సు చార్జిలు, పెట్రోల్, డీజిల్ ,ఆస్తి పన్ను, ఇంటి పన్ను, చివరకు చెత్త పన్ను వేసి ప్రజల బ్రతుకులను అతలాకుతలం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూడా ఇంటికి సాగనంపాలని చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి జరగాలన్న మోడీ జగన్మోహన్ రెడ్డి జోడీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని చిత్తూరు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నోడల్ అధికారులు అత్యుత్తమ పనితీరు కనబరచాలి

### - జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్నికల షెడ్యూలు విడుదల కాబడినప్పటి నుండి ఇప్పటివరకు కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేస్తోందని, ఆది సోమ రెండు రోజులు మరింత కీలకమని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తో కలిసి కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి మార్చి 16 న ఎన్నికల షెడ్యూలు విడుదల కాగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియామకం కాబడ్డ నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, ఆది సోమవారాలు అత్యంత కీలకమని, కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వర్తిస్తున్న నోడల్ అధికారు లందరూ అత్యుత్తమ పని తీరు కనపరుస్తూ పనిచేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పూర్తి పర్యవేక్షణ జరుగు తుందని తెలిపారు. నోడల్ అధికారులకు కేటాయింప బడిన విధులకు సంబంధించి అప్రమత్తంగా ఉంటూ అవసరమైన నివేదికలను వెంటనే సిద్ధం చేయాలని తెలిపారు. సి -విజిల్ యాప్ లో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించడం జరుగుతుందని కావున అప్రమత్తంగా బాధ్యత తో పనిచేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ కు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేద్దామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ బి పుల్లయ్య కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రచార పోరు ముగిసింది...

## కురుక్షేత్రంలో గెలుపు ఎవరిది ?

8లో

### --- రాజకీయ పార్టీలు ---

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

### ప్రశాంత పోలింగ్ కు సహకరించండి: కలెక్టరు ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పాక్షిక పారదర్శకంగా జరిగేందుకు... ఓటర్లు ప్రశాంతంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని... ఎన్నికల కమిషను నిబంధనల మేరకు నడచుకోవాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్ లో శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. సోమవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ సమక్షంలో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో 2,140 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అందులో 696 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలన్నారు. మొత్తం 964 మైక్రో అబ్జర్వర్ల ఏర్పాటుతో, 1401 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 888 పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కేంద్ర బలగాలు, ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలు, రాష్ట్ర పోలీసులకు అదనంగా చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ లను పంపిణీ చేశామన్నారు. అబ్సెంటీ, షిఫ్టెడ్, డెడ్, ఏఎస్డీ జాబితా తయారీ ఎలెక్ట్రల్ రోల్ తో పాటు ప్రిసైడింగ్ అధికారికి డిస్ట్రిబ్యూషన్ రోజున అందించడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిజమైన ఓటర్ వచ్చి ఓటు వేసేకి వచ్చినప్పుడు వారి ఎపిక్ కార్డు లేదా ప్రత్యామ్నాయ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి ఛాలెంజ్ ఓట్ కొరకు ప్రిసైడింగ్ ఆఫీసర్ తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

2లో

# అరాచక పాలనకు స్వస్తి చెప్పండి

### - టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

**విశాలాంధ్ర- చిత్తూరు:** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం చిత్తూరులో జరిగిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయింద న్నారు. పేదలకు బతుకుబారమైందని, అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయి అన్నారు . పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు ప్రజల వద్ద నుంచి గుంజుకుంటున్నారని ఆరోపించారు. ఐదు సంవత్సరాల్లో ఒక ప్రాజెక్టు ను ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. సామాజిక న్యాయం ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని చెప్పారు. ఆర్థి వ్యవస్థ అస్తవ్యస్తంగా మాడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రాలేదు అన్నారు. ఈ కారణంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కలేదన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు, హంద్రీనీవా, గాలేరు నగరి తెలుగు గంగ వంటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వ నీదేనన్నారు. నేటి ప్రభుత్వ కొత్త చట్టం ద్వారా సామాన్య ప్రజల భూములకు సైతం భద్రత కరువైందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని జనసేన బీజేపీ పార్టీలతో పొత్తు పెట్టుకున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. అలాగే మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగ కల్పనతో పాటు, పలు పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి)** సుమారు 85,741 మంది ఏఎస్డీ జాబితాగా ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఎక్కడైతే స్థలాభావం వలన తక్కువ స్థలం ఉండి, ఎక్కువమంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారో అక్కడ ప్రాధాన్యతా క్రమంలో ఎవరిని లోపల అనుమతి అనేది సంబంధిత ప్రిసైడింగ్ అధికారి అబ్జర్వర్ గారి సూచనల మేరకు, రిటర్నింగ్ అధికారి, సెక్టార్ అధికారి సూచనల మేరకు సీటింగ్ కొరకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. తాజా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థులు, గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థులు, గుర్తింపు పొందిన ఇతర రాష్ట్ర పార్టీలు ఎవరైతే వారి పార్టీ సింబల్ కేటాయించబడిన అభ్యర్థులు, రిజిస్టర్డ్, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇలా పోలింగ్ కేంద్రంలో స్థలం అందుబాటులో ఉన్న మేరకు అనుమతి ఉంటుందన్నారు. మిగిలిన వారు పోలింగ్ కేంద్రం బయట కూర్చుని అవసరం మేరకు పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లి పరిశీలించవచ్చని తెలిపారు. ఇది అర్థం చేసుకుని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. పోలింగ్ కు 48 గంటల ముందు నుంచి అనగా ఈరోజు శనివారం సాయంత్రం 6 తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. నియోజకవర్గ ఓటరు కాని వారు అక్కడ ఉండరాదన్నారు. మద్యం అమ్మకాలు పోలింగ్ ప్రక్రియ ముగింపు సమయం వరకు నిషేధం అని తెలిపారు. కౌంటింగ్ రోజు జూన్ 4న సాయంత్రం 6 గం. వరకు మద్యం అమ్మకాలు నిషేధం అని డ్రై డే పాటించాలని ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. ప్రింట్ మీడియాలో అడ్వర్టైజ్ మెంట్ల కొరకు ఎంసీఎంసీ ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, లాడ్జిలు, గెస్ట్ హౌస్ లు తదితరాలు చెకింగ్ ఉంటాయని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయరాదన్నారు. ఓటింగ్ కొరకు వచ్చేవారిని అడ్డగించరాదని పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధి వరకు ఎలాంటి ప్రచారం ఉండరాదన్నారు. అభ్యర్థికి వాహనం పర్మిషన్ మంజూరు నిబంధనల మేరకు చేయబడుతుందని అందులో ఎలక్షన్ ఏజెంట్, అభ్యర్థి లేదా పార్టీకి సంబంధించిన వారు మాత్రమే ఉండాలన్నారు. అది కూడా డ్రైవర్ తో కలిపి ఐదు మంది కన్నా ఎక్కువ అనుమతి లేదన్నారు. జిల్లా ఎన్నికల అధికారి వారిచే మంజూరు చేయబడిన పాస్ వాహనం ముందు భాగాన ఉండాలని, ఓటర్లను వాహనాలలో తరలిస్తే అండర్ సెక్షన్ 133, పీనల్ యాక్షన్ అండర్ సెక్షన్ 123 (5) ఆఫ్ రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 మేరకు చర్యలు ఉంటాయన్నారు. సెల్ ఫోన్లు, కార్డ్ లెస్ ఫోనులు పోలింగ్ కేంద్రం 100 మీటర్ల పరిధిలో అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల వెలుపల మాత్రమే పోలింగ్ ఏజెంట్లు ఒక టేబుల్ కుర్చీ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. తెల్ల కాగితంపై ఓటర్ వివరాల స్లిప్ వ్రాసి ఓటరుకు ఇచ్చుకోవచ్చన్నారు. అందులో ఎలాంటి అభ్యర్థి, పార్టీ వివరాలు సింబల్ లు ఉండరాదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోల్ ఈవీఎంలు ఈ నెల 13న లేదా 14న పద్మావతి మహిళ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లో సాధారణ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సమక్షంలో భద్రపరచడం జరుగుతుందన్నారు. వీడియో రికార్డింగ్ చేయబడుతుందన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఈవీఎం ల భద్రత పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా ఏజెంట్లు ప్రతిరోజు సీసీటీవీలో పద్మావతి విశ్వవిద్యాలయంలో పరిశీలించవచ్చన్నారు. త్రీ లేయర్ సెక్యూరిటీ ఏర్పాటుతో కేంద్ర బలగాలు, రాష్ట్ర సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసులు భద్రత కల్పిస్తారని తెలిపారు. ప్రతిరోజు జిల్లా ఎన్నికల అధికారి లేదా ఏఆర్ఓ పరిశీలించడం జరుగుతుందన్నారు. సంబంధిత రిజిస్టర్లలో సందర్శన వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు సహకారం అందించాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, డీఆర్వో పెంచల కిషోర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీని తలపించిన వైకాపా ప్రచార ర్యాలీ

విశాలాంధ్ర - వి.కోట: ఎన్నికలు సమీస్తుండటంతో ప్రచార సమయం ముగుస్తుండటంతో నియోజకవర్గంలో అతిపెద్ద మండలం గెలుపోటములను శాసించే మండలం వి. కోటలో ప్రచారం ఊపందుకుంది. గురువారం తెదేపా శుక్రవారం కాంగ్రెస్ శనివారం వైకాపా పార్టీ ర్యాలీ లు చేపట్టి తమ ప్రచారంతో ఓటర్ల లో ఉత్సాహం నింపారు. అయితే వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ కు వి. కోట సొంత మండలం కావడంతో సహజంగానే ఆయనకు అభిమానులు ఎక్కువగా ఉండటంతో శుక్రవారం చేపట్టిన ర్యాలీ విజయోత్సవ ర్యాలీ ని తలపించింది. ఈ ఎన్నికల తో నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన ర్యాలీ ఆద్యంతం జై జగన్ నామస్మరణ తో మార్మోగిపోయింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు, ఆర్టీ సుభాష్, ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్, కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, ఎస్. ఎ గౌస్, గోపిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరాచక పాలనకు స్వస్తి చెప్పండి

**(మొదటి పేజీ తరువాయి)** చిత్తూరు తాగునీటికి సాగునీటి కోసం నిర్దేశించిన అడవిపల్లె రిజర్వాయర్ ను పూర్తి చేస్తామన్నారు. జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేసి యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు దృశ్య ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చిత్తూరు నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఒక ఎర్రచందన స్మగ్లర్ కు టికెట్ ఇచ్చిందని ఇలాంటి వ్యక్తికి ఓట్లు వేస్తే చిత్తూర్ నగరం అసాంఘిక కార్యక్రమాలకు కేంద్ర బిందువు అవుతుందన్నారు. కావున ప్రజలు అభివృద్ధిని సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు ను, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్, అన్న పూతలపట్టు అసెంబ్లీ అభ్యర్థి మురళీమోహన్ లను గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యేలు ఏఎస్ మనోహర్, సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, తిరుపతి జనసేన అభ్యర్థి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నా బిడ్డను ఆశీర్వదించండి

**– ఓటర్లకు బొజ్జల బృందమ్మ విజ్ఞప్తి**

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు వస్తున్న టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని బొజ్జల బృందమ్మ శనివారం పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని ఆయన హయాంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. గ్రామాల్లో రోడ్లు, మంచినీటి ట్యాంకులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో ఆమె ప్రచారాలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సుధీర్‌రెడ్డి గెలుపు కోసం మహిళా నాయకురాళ్లతో కలిసి ప్రచారం నిర్వహించారు. శనివారంతో ప్రచారం ముగియడంతో తన ఇంటి వద్ద విశాలాంధ్రతో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. టీడీపీ హయాంలోనే మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో తన భర్త ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా పరిపాలన అందించారని అలాంటి నాయకుడి ఆశయాలు అమలు కావాలంటే సుధీర్‌రెడ్డి గెలుపు ఉండాలన్నారు. ఈ ఎన్నికల్లో మ్యానిఫెస్టో ఎంతో ఆకట్టుకుందన్నారు. ప్రతి కుటుంబానికి సూపర్‌సిక్స్ పథకాలు ఎంతోగాను ఉపయోగపడుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా 25లక్షల ఆరోగ్యబీమా మహిళలకు నెలకు రూ. 1,500 అలాగే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతో పెద్ద ఊరట అని అన్నారు. అదేవిధంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించడం వల్ల దీపం కనెక్షన్ తో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన మరికొన్ని లక్షల కుటుంబాలకు ఎంతో ఊరట లభిస్తుందని అన్నారు. అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు రూ.పదిలక్షలకు రుణాలు ఇస్తున్నారని దీనివల్ల కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీకాళహస్తిలో రౌడీయిజాన్ని పెంచిపోస్తున్నారని తన భర్త రౌడీయిజం అంటే శ్రీకాళహస్తిలో తెలియకుండా పరిపాలన చేశారని అక్రమార్కులకు శ్రీకాళహస్తిలో చోటే లేకుండా ఉండేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత పరిపాలనలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, దోపిడీలు పెరిగిపోయాయని వీటిని అరికట్టేందుకు తన బిడ్డకు ఓటేయాలన్నారు. యువత భవిష్యత్ బాగుండాలన్న ఈ ఎన్నికల్లో వైసీపీని ఓడించాల్సిన అవసరం అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముక్కంటి ఆలయంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే యువత కలలు సాకారం కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మళ్లీ మాజీ మంత్రివర్యులు గోపాలకృష్ణారెడ్డి పాలన కోసం నియోజకవర్గ అభివద్ధి కోసం టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు.

## టీడీపీలో చేరిన 20 ముస్లిం కుటుంబాలు

**విశాలాంధ్ర - రామకుప్పం :** రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ ఇందిరానగర్ కు చెందిన సుమారు ఇరవై ముస్లిం మైనారిటీ కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి సమక్షంలో వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి టీడీపీ నేతలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశారని ముఖ్యంగా ముస్లిం మైనార్టీ లకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా తో పాటు మైనారిటీల అభివృద్ధి కి ఎన్నో ప్రభుత్వ పథకాలు అమలుకు కృషి చేశారని తెలిపారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుకు అఖండ మెజార్టీ తో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో సలాం సాబ్, జలీల్ సాబ్, హనీఫ్ సాబ్, నియాజ్ అహ్మద్, మహమ్మద్ రఫీ, అక్బర్, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, నందా రెడ్డి, చలపతి, పత్ర నారాయణాచారి, చిన్నికృష్ణ, మనోహర్, ఆదిల్ బాషా, మెకానిక్ చాంద్ బాషా, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమంకు టీడిపి కట్టుబడి ఉంది

**– వైసిపి నాయకుల దుష్ప్రచారంపై మీడియా సమావేశం**

**విశాలాంధ్ర - పలమనేరు :** పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైనారిటీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు మాజీ సదర్ జె. ఎఫ్. టి. జాఫర్ మరియు జీలూభయ్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్ లూ వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై ముస్లిం సోదరులు నమ్మ వద్దంటూ ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలా చేసి ఉంటే బహిరంగంగా చర్చకు రావాలని డిమాండ్ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటైనా నెరవేర్చారా అని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోసం కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టలేరని మీరు చేస్తున్న నిర్వాహకమును ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటేసి టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మాభాష, సయ్యద్ భాష,హామద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## PUBLIC NOTICE

My client filed nomination for **MLA position** at G.D. Nellore **Constituency Reg.** On my client **K. Karunasree** false FIR (Crime No. 6/2023) was filed on February 7th, 2023 at Sri Venkateswera University campus police Station, Tirupati under the Sec.323, 365, 506 IPC R/W 34 IPC. Currently case is pending in Tirupati court till now. She went for MLA nomination for Gangadhar Nellore Constituence. As per the norms of election commission it should be kept in the public domain. Hence, kindly give a public notice on my client K. Karunaree. For this act of kindness I will be greatful to you.

**A. SUNDARA RAO, MA., LLM**
**Reg. No. 5420, Jaggayyapeta, Cell: 7675090354**

# సమాజ హితం కోరే వారికి ఓటు వేయండి

-కలవగుంట భరత్ రెడ్డి

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** "ఓటు అనేది ఆ రోజు కోపం, కసితో వేసేది కాదు. ఓటు మన భవిష్యత్తును తీర్చిదిద్దేది. అధికార దుర్వినియోగం, అవినీతి కొనసాగుతోంది. అందుకే ఆర్థిక ప్రగతి, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు తీసుకువచ్చే వారికి ఓటు వేయండి. యువత ముఖ్యంగా మీ భవిష్యత్తును గురించి ఆలోచించండి. ఇంట్లో కూర్చోకండి. సమాజ హితం కోరే వారికి ఓటు వేయండి" అని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 13న పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం ఆయన తన అభిమానులు, అనుచరులు, సహచరులతో కలసి తొట్టంబేడులో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భరత్ యువసేన సభ్యులతో పాటు వందలాది మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సార్వత్రిక ఎన్నికల్లో తాను ఏ రాజకీయ పార్టీకి మద్దతు తెలపడం లేదన్నారు. మంచి సమాజ నిర్మాణానికి... పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిని ప్రశాంత వాతావరణంలో ఉంచగలిగే వారికి ఓటు వేయాలని ఆయన కోరారు. రాజకీయాల కంటే తనకు శ్రీకాళహస్తి ప్రజల శ్రేయస్సు తనకు ముఖ్యమన్నారు. అందుకే తాను నిత్యం పేదల సేవలో నిమగ్నమై ఉంటున్నానని కలవగుంట భరత్ రెడ్డి చెప్పారు. తాను 14ఏళ్ల పాటు ఓ రాజకీయ నేతను నమ్మి పని చేశానని... అయితే ఆయన తీరు తనను నమ్ముకున్న వారికి తగిన స్థాయిలో మేలు చేయలేక పోయానని భరత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితంలో ఇదొక గుణపాఠం అన్నారు. సమాజ హితం కోసం తాను పని చేస్తున్న జీవితంలో ఇలాంటివి సహజమేనని భావిస్తున్నానన్నారు. భరత్ యువసేన సభ్యులు ఎవరూ నిరుత్సాహ పడవద్దన్నారు. రాజకీయ పార్టీలు అండగా ఉన్నా... లేకపోయినా తన అభిమానులను ఆదుకోవడానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని భరత్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని కూడా ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారంలో ఏ రాజకీయ పార్టీ ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని భరత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భరత్ యువసేన సభ్యులు, అభిమానులు తప్పకుండా ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ బాగా ఆలోచించి శ్రీకాళహస్తిలో మంచి నేతను ఎన్నుకోవాలని భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు, కలవగుంట భరత్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## 'పుడక' జర జర డుబుక్కుమే...!

**విశాలాంధ్ర-తిరుపతి :** ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ఏ విధంగానైనా గెలవడానికి అధికార పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్లపాటు అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో ఓటర్లకు తాయిలాలిచ్చి గెలవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది. తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ఆ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధిపై అనేక విమర్శలు, ఆరోపణలు ఉన్నాయి. వేలకోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు చెబుతున్నారు. ఎన్నికల్లో ఎంత సొమ్ము అయినా గెలవడానికి ఖర్చు చేస్తారనే ప్రచారం ఉంది. అందుకు తగినట్లుగా ఓటుకు రూ.3వేలు ఇస్తున్నారు. ఒక చీర, ఒక బంగారు ముక్కు పుడక, రెండు వెండి కాలి మెట్టెలు ఓటర్లకు అందజేస్తున్నారు. పట్టణంలో అయితే వలంటీర్లు, మాజీ వలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారు. గ్రామాల్లో ముఖ్యమైన అనుచరులు, కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారు. ప్రతిపక్షం పట్టణంలో ఓటుకు రూ.2వేలు రూపాయలు... గ్రామాల్లో రూ.1,500 పంపిణీ చేస్తోంది. అయితే అధికార పార్టీ నుంచి ఆశించినంత రాలేదని ఓటర్లు అసంతృప్తితో ఉన్నారు. ముక్కు పుడకతో పాటు చెవి కమ్మలు, బ్రాస్ లెట్లు కూడా ఇస్తారని ప్రచారం చేశారు. అయితే పంపిణీ చేస్తున్న చీరలు నాసిరకంగా ఉంటున్నాయని మహిళలు చెబుతున్నారు. మొత్తానికి అధికార పార్టీ ఆ నియోజకవర్గంలో 'పుడక' జర జర డుబుక్కుమే అయింది.

## ఒంగోలు జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గంలో ప్రచారం

**విశాలాంధ్ర- తరుపతి రూరల్ :** ఒంగోలు జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గంలో నందు వైఎస్ఆర్ సి పి ఎమ్మెల్యే అభ్యర్థి మరియు మంత్రివర్యులు మెరుగు నాగార్జున ప్రచారం ఈనాటితో ముగినుండగా ఉదయం 7 గంటల నుండే ప్రచారాన్ని ప్రారంభించారు. మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు తండాపు తండాలుగా వచ్చి ప్రచారాన్ని కొనసాగించారు.మద్దిపాడు మండలం నందు ట్రాక్టర్లతో ర్యాలీని అనేక వందల మందితో నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి నాగులుప్పలపాడు మండలం నిడమనూరు గ్రామం నందు ప్రచార కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు,వైసీపీ సీనియర్ నాయకులు పరంధామ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ మండల కన్వీనర్ సుధాకర్ సర్పంచ్ వి శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ, మల్లెల జాన్సన్, మిల్లు కృష్ణారెడ్డి బర్ఖే అంకిరెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయడానికి

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

**- మీడియా సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు**

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడు నియోజకవర్గంలో(169) మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా ప్రతి ఓటరు ఓటు వేయడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు పేర్కొన్నారు.శనివారం బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో పుత్తూరు డి.ఎస్.పి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు,భద్రత పరంగా తీసుకున్న చర్యలు తదితర అంశాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం ఎన్నికల అధికారి నరసింహులు మాట్లాడుతూ నియోజవర్గంలోనే 279 పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్,ఓపివోలతో కలిపి 1100 మంది సిబ్బందిని నియమించామన్నారు. దీంతోపాటు 139 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్,మరో 115 పోలింగ్ కేంద్రాల్లో వీడియో గ్రాఫ్ చిత్రీకరణ ఉంటుందన్నారు.72 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు ఆయన వివరించారు.ఇప్పటికే ఓటర్లు అందరికీ ఓటు స్లిప్పులు అందజేయడం జరిగింది అన్నారు.అయితే ఓటు వేయడానికి ముందు ఈ స్లిప్పులతో పాటు ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకెళ్లాల్సి ఉందన్నారు.మే 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్ల వరకు ఎలాంటి వాహనాలు గాని,ఓటరు కాని వారు రావడానికి వీల్లేదు అన్నారు.పోటీ చేయుచున్న అభ్యర్థి మాత్రమే పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లడానికి అనుమతి ఉంటుంద న్నారు.పోలింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సౌకర్యాలను కల్పించామన్నారు.ఈవీఎం మిషన్తో పాటు పోలింగ్ సిబ్బంది,సామాగ్రిని మే 12వ తేదీ మధ్యాహ్నం నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.పోలింగ్ రోజున భోజనం టిఫిన్ వంటి సదుపాయాలు కూడా కల్పించడం జరిగింది అన్నారు.పోలింగ్ సిబ్బంది ఎవరు కూడా ఎవరి ఇంటికి వెళ్ళరాదు అన్నారు.అలాగే ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చి నియోజవర్గంలో ఓటరు కాని వారు ఇక్కడ తిష్ట వేయడానికి వీలు లేదన్నారు.పుత్తూరు డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలింగ్ జరిగే రోజున 144 సెక్షన్ అమలలో ఉంటుందన్నారు.శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరగడానికి భద్రతాపరంగా 500 మంది సిబ్బందిని నియమించామన్నారు.ఇందులో ఒక డీఎస్పీ,నలుగురు సిఐలు, 17 మంది ఎస్సైలు,450 మంది పోలీస్ సిబ్బంది దీంతోపాటు బీఎస్పీ ప్రత్యేక పోలీసు దళాలు ఉంటారని ఆయన వివరించారు. నియోజక వర్గంలో గుర్తించిన 72 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. మిగిలిన సాధారణ పోలింగ్ కేంద్రాల్లో ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. దీంతోపాటు ప్రత్యేక దళాల మొబైల్ టీంలు కూడా తిరుగుతుందన్నారు. ఏదైనా ఎక్కడైనా సమస్య ఏర్పడితే సంబంధిత ఎస్ఐని తొలత సంప్రదించి తర్వాత సిఐని,డిఎస్పీని సంప్రదించా లన్నారు.ఏది ఏమైనా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి రామాంజనేయులు,సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి,ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విజయానికి సంకేతం డబల్ ఇంజన్ ప్రభుత్వం

- కూటమి పార్టీల నేతల ఆశా భావం

**విశాలాంధ్ర- తరుపతి :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లు.. కేంద్రంలో ఎన్డీఏ పాలన , రాష్ట్రంలో కూటమి పాలనతోనే, భారత్ భవిష్యత్తు ఆధారపడి ఉందని.. సినీ నిర్మా నిర్మాత ఏ ఏం రత్నం ఈనెల 13న జరుగనున్న ఎన్నికల విజయంపై పొగడ్తల వర్షం కురిపించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు కూటమి నేతలు బిజెపి భాను ప్రకాష్ రెడ్డి ,పోనగంటి భాస్కర్ , వరప్రసాద్ , టిడిపి ఆర్సి మునికృష్ణ , జనసేన పార్టీ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ లతో కలిసి తిరుపతి జనసేన అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ ఏ ఏం రత్నం మాట్లాడుతూ .. సాధారణంగా ఎన్నికలలో 55 శాతం లోపే ఓటింగ్ జరుగుతున్నదని .గతాన్ని గుర్తు చేశారు. ఈ ఎన్నికలలో తిరుపతిలోని ఓటర్లం తా ఉదయాన్నే వారి ఓటును పోలింగ్ బూతులకు వెళ్లి వినియోగించుకో వలసిందిగా విజ్ఞప్తి చేశారు. తిరుపతి జనసేన అభ్యర్థి కి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి జనసేనాని పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యావంతులను , ఉద్యోగులను , వ్యాపారులను అన్ని వర్గాలకు చెందిన ప్రజలను , పవన్ కళ్యాణ్ అభిమానులను , కూటమి కార్యకర్తలను వేడుకున్నారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యాన్ని అన్ని రకాలుగా కూని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్డీఏ పాలనలో ప్రజాస్వామ్య పాలనే ధ్యేయంగా ప్రధాని మోడీ , టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని కొనియాడారు.

## డాక్టర్ థామస్‌కు స్వగ్రామంలో గజమాలతో స్వాగతం పలికిన ఓటర్లు

**విశాలాంధ్ర కార్వేటినగరం :** జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎం దామాస్కు స్వగ్రామమైన అన్నూరు పంచాయతీ అల్లకుంట గ్రామంలో క్రేన్ ద్వారా గజమాలతో గ్రామస్తులు స్వాగతం పలికారు.శనివారం అల్లగుంట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకే ఓట్లు వేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఓటర్లు కడుపు హారతులు బట్టి బ్రహ్మ రథం పట్టారు. ఓటర్లు థామస్ కు ఆయన భార్య శాంతిరెడ్డికి పూల వర్షం కురిపిం చారు. అధికారంలోకి రావడం చంద్రబాబు తద్యమని అదే విధంగా ప్రజలు ఆశీస్సులతో విజయం సాధిస్తామని పేర్కొన్నారు. పాటలతో డాన్స్ చేసిన థామస్.క్రింది సంఖ్యలో రెండవ అంకెలు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, రాష్ట్ర రైతులు కార్యదర్శి బీసి సంఘం అధ్యక్షులు రవి యాదవ్,నాయకులు దాసరి గణేష్, కుప్పారెడ్డి, రవీంద్రనాథ్, మనోవా, దామోదరం, చెంగల్రా యులు,రవి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు సెలవు

**- ముందే కొనుగోలు చేస్తున్న మందు బాబులు**

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** మండిపోతున్న ఎండల్లో కూల్ బీర్ తో చిల్ అవాలనుకుంటున్న మందుబాబు లకు రెండు రోజులపాటు కఠినంగా జీవించా ల్సిందే.సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మద్యం షాపులకు రెండు రోజులు సెలవు ప్రభుత్వం ప్రకటించింది. మండలంలో ఉన్న ప్రభుత్వ మద్యం షాపులు శనివారం మధ్యాహ్నం 6 గంటల నుంచి మండలంలోని అన్ని ప్రభుత్వ మద్యం షాపులను బంద్ చేశారు. రెండు రోజులు లిక్కర్ షాపులు, బార్లు మూతపడ్డాయి తిరిగి మే 13వ తేదీన, పోలింగ్ ముగిసిన అనంతరం సాయం త్రం 6 గంటలకు షాపులు తెరుచు కోనున్నాయి. దీంతో మందు బాబులు ముందస్తుగా ప్రాణాలను కాపాడుకోవడానికి బ్రాందీ షాపులపై ఎగబడి మద్యం కొనుగోలు చేశారు.మండలంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు వీలుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఎలాంటి అవాంఛనీ య సంఘటన జరగకుండా మద్యం షాపులు మూసివేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## ఎన్ని జండాలు మారుస్తావు అక్కినపల్లి

**- రజకుల ముసుగులో పార్టీలు మారుస్తున్న వారిపై బొమ్మగుంట ఫైర్**

**విశాలాంధ్ర- తరుపతి :** రోజుకో పార్టీ , పూటకో జండా మార్చే మా రజకుడు అక్కినపల్లి లక్ష్మయ్య కు సిగ్గు ఉండాలి ,లేనిపక్షంలో లక్ష్మయ్యను పార్టీలో ఆహ్వానిం చే ఆ పార్టీ అధిష్టాని కైనా సిగ్గుండాలటూ వైయస్సార్ అభిమాని , రజకనేత బొమ్మ గుంట రవి అక్కినపల్లి లక్ష్మయ్యను నిలదీశారు.తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు రజక నాయకులతో కలిసి బొమ్మ గుంట మాట్లాడుతూ .ఏ పార్టీ పాలనలో ఉందో వెంటనే ఆ పార్టీలోకి దూకడం లక్ష్మయ్యకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఏ పార్టీ బలంగా ఉందో , ఏది పాలనలోకి వస్తుందో .. పసిగట్టి ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని వెళ్లే .అక్కినపల్లి లాంటి మోసగాళ్లను పార్టీలో చేర్చుకుంటే .. నడిస ముద్రంలో ముంచే వ్యక్తికి పార్టీ పగ్గాలు అప్పజెప్పినట్లేనని .పార్టీ నడిస ముద్రంలో నావ అవుతుందని. తీవ్రంగా విమర్శిస్తూ నిప్పులు చెరిగారు.

## మరలా మీకు సేవ చేసుకునే అదృష్టం కల్పించండి: కిలివేటి

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ సిపి పార్టీ విజయ దంక మోగిస్తుందని జగన్మో హన్ రెడ్డి మరల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తెలిపారు. బస్టాండ్ సెంటర్ నుండి చైతన్య రథంపై కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి పట్టణ పురవీధుల నందు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మరలా మీకు సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించండి అన్నారు. వైసీపీ ప్రభు త్వం పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని నవరత్నాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలందరూ లబ్ధి పొంది ఉన్నారని, మరల జగనన్న సీఎం అయితే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని తెలి పారు. మీ ఇంటిలో జగనన్న ప్రభుత్వం వల్లన మీకు మంచి జరిగి ఉంటే మరల జగనన్నకి ఓటు వేసి జగనన్న ముఖ్యమంత్రిగా, నన్ను శాసనసభ్యులుగా ఆశీర్వదించవలసిందిగా మిమ్మల్ని పేరుపేరు నా కోరుతున్నాం అన్నారు. ఈ సందర్భంగా ఎంపి మద్దెల గురు మూర్తి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందజేసిందని అలాంటి ప్రభుత్వాన్ని మరలా మనం అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న సీఎం గా, నన్ను ఎంపీగా ఆశీర్వది మీకు సేవ చేసుకునే అదృష్టాన్ని మాకు కల్పించాలని కోరుతున్నామన్నారు. పట్టణ వైసీపీ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వస్తే సూళ్లూరుపేట ఎంతో అభి వృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన సంజీవయ్యను మరల ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని కోరుతు న్నామన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ,ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కలత్తూరు శేఖర్ రెడ్డి, జెట్టి వేణు యాదవ్, అయితే శ్రీధర్, అలవల సురేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారా యణ, పద్మావతి, వార్డు మెంబర్ పముజల విజయలక్ష్మి, సౌజన్య కాకి శ్రీరామ్ మూర్తి వైయస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు స్వస్తి చెపుతాం

### సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీని గెలిపిద్దాం
### జనసంద్రంలా మారిన చంద్రగిరి, పట్టణమంతా పసుపుమయం

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎన్నికల ప్రచారం శనివారం తో ముగియనుండడంతో చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులు దూకుడు పెంచారు. కూటమి నేతలతో కలిసి ముమ్మరంగా ప్రచారం చేసారు. అరాచక పాలనకు స్వస్తి చెప్పి టిడిపి ని గెలిపిద్దాం అంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్సీపీ అరాచకాలను ఎండగడుతూ చెవిరెడ్డి పాలనలో నియోజకవర్గానికి జరిగిన నష్టాన్ని వివరించారు. అలాగే వైఎస్సార్సీపీ నుంచి తెలుగుదేశంలోకి చేరికలు కొనసాగుతున్నాయి. శనివారం చంద్రగిరి మండలం, పాత శానంబట్ల, కొత్తశానంబట్ల ఐతే పల్లి గ్రామాలలో శ్రేణులు ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. చంద్రగిరి పట్టణం నందు ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఉదయం 9:30 గంటలకు మూలస్థానమ్మ గుడి వద్ద నుండి పాతపేట ధర్మరాజు గుడి వీధి, బజార్ వీధి, కొత్తపేట జమండ్ల వీధి, గాండ్ల వీధి, మీదుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కిలివేటి సంజీవయ్యకు పేట ప్రజలు బ్రహ్మరథం

విశాలాంధ్ర - నాయుడుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రచారానికి చివరి రోజైన శనివారం నాడు సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించిన ర్యాలీలకు పేట ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఉదయం సూళ్లూరుపేటపట్టణంలో ర్యాలీ నిర్వహించిన సంజీవయ్య, తన సహజ శైలికి విరుద్ధంగా, దూకుడును పెంచి, సంజీవయ్య మెతకవాడు అన్న మాటలకు చెక్ పెడుతూ, తనను గత కొంతకాలంగా విమర్శిస్తున్న రాజకీయనాయకులకు ఘాటైన పదజాలంతో, దీటుగా సమాధానమిచ్చారు.నాయుడుపేట పట్టణ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటలకు మొదలైన ప్రచార ర్యాలీ స్థానిక విజయ గణపతి గుడి నుంచి మొదలై వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలను నడుమ కొనసాగింది.పార్టీ అగ్రనేతలు కామిరెడ్డి రాజారెడ్డి,ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,కట్టా సుధాకర్ రెడ్డి లతో కలిసి ప్రచారరథంపై సంజీవయ్య ర్యాలీగా ముందుకు సాగగా, జయ జయ ద్వానాలతో అనుచర వర్గం వేలాదిగా వెంట నడిచారు గత పది సంవత్సరాలుగా సూళ్లూరుపేట శాసనసభ్యులుగా ఉన్న సంజీవయ్య తనకు మరోదపా ఓటు వేసి అధికారం అందించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. జోడు పేట మున్సిపాలిటీలలో అభివృద్ధి పరుగులు తీయాలంటే ప్రజలు ఫ్యాన్ బటన్ పై నొక్కి జగనన్నకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.అవినీతిరహిత పాలన నియోజకవర్గంలో కొనసాగాలంటే ప్రజలంతా పేదల పక్షపాతి జగన్ వైపు నిలబడాలని ఓటర్ల అభ్యర్థించారు. విజయగణపతి దేవస్థానం నుంచి ప్రారంభమైన ప్రచార ర్యాలీ గాంధీ మందిరం, పడమటివీధి,అంకమ్మ గుడి,కామమ్మ గుడి, శివాలయం, నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ తల్లి దేవస్థానం,పిల్లారి గుడి మీదగా నాయుడుపేట మెయిన్ బజార్ చేరింది.మెయిన్ బజార్ నందు ఇరువైపుల ఉన్న బిల్డింగులపై నుంచి మహిళలు పెద్ద ఎత్తున పూల జల్లులను తమ ప్రియతమ నేతలపై కురిపించారు. మెయిన్ బజార్ నుంచి పాత బస్టాండ్ వరకు ఇసుక వేస్తే రాలనంత జనం ఈ ర్యాలీ నందు పాల్గొన్నారు.ఇది ప్రచార యాత్ర లేక విజయ యాత్ర అని స్థానికులు గుసగుసలాడడం కనిపించింది. ఈకార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి, సంక్షేమ పాలన

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. శనివారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం దళితవాడలో ఎంపీపీ లతబాలాజీ,సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శాంతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభాకాగాంధీ మాట్లాడుతూ ఐదేళపాలనలో సీఎం జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేసి చూపించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం ఎంపీపీ లత మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన తెల్లవారు జామున తలుపు తట్టి పింఛన్లు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని చెప్పారు.మండలంలో అభివృద్ధి ఖర్చు, సంక్షేమ పథకాల ఖర్చు కలిపితే రూ.5 వందల కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 6వందల హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబేనన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకే పథకాలు ఇచ్చారని, గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి వివరిస్తూ, 2024 ఎన్నికల్లో ఫ్యానుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కత్తూరు. నారాయణస్వామి కుమార్తె కళత్తూరు కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖకండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ క్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటా మంగళహారతులు పట్టి, గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి, దొరబాబు,కట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆరాచక పాలనను సాగనంపేందుకు...

### ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి
### టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వైసిపి ఆరాచక పాలనను సాగనంపేందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఓటర్లను కోరారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని రేణిగుంట మండలంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం కోసం శనివారం ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయం బాగా దగ్గర పడడంతో అటు చంద్రగిరి, ఇటు శ్రీకాళహస్త నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జోష్ పెంచారు. సుధీర్ రెడ్డి గెలుపుకోసం రేణిగుంట, ఏర్పేడు, మండలంలో అధిక సమయం కేటాయిస్తున్నారు. రెండు మండలాలలో మంచి ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి దివాకర్ రెడ్డి, కావున అక్కడ జనాభా దివాకర్ రెడ్డి ప్రచారంలో అత్యధికస్థాయిలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైసిపి అరాచక పాలన అంతమొందించి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దేశం, రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చేసేం దుకు ఎన్‌డిఏ కూటమి టిడిపి-జనసేన-బిజేపి ఒక్కటిగా ఏర్పడ్డాయని, ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని, ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించాలని శ్రీకాళ హస్తి పట్టణంలో 30 వ వార్డు నందు బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు బిజెపి టిడిపి పర్యటన సమన్వయకర్త జి.వి అమర్ నాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓటర్లను అభ్యర్థించారు. 108 ఎన్నికల కేంద్రం పరిధిలో పానగల్ నందు గ్రామ దేవత పాదాల వద్ద కరపత్రం ఉంచి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, బూత్ ఇన్చార్జ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పుణ్యం డిల్లీ కుమార్ వార్డు నందు ఇంటింటికి కరపత్రా లు అందిస్తు కేంద్రంలో మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, మళ్లీ మోడీకి అవకాశం ఇవ్వాలని అందుకు మీ అమూల్యమైన ఓటును తిరుపతి పార్లమెంట్ అభ్యర్థికి కమలం గుర్తు పై ఓటు వేసి వెలగపల్లి వరప్రసాద్ రావుని, అదే విధంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి శ్రీకాళహస్తి నియోజక వర్గ శాసనసభ్యులుగా బిజెపి జనసేన బలపరిచిన టిడిపి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండేటి గోపాల్, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మంటే తెలుసుకో... జన్మంతా కొలుచుకో...

### - ఆర్.కె అబాకస్ సంస్థ డైరెక్టర్ ఆర్కే విమలారెడ్డి

విశాలాంధ్ర- తరుపతి రూరల్ : అమ్మ...! ఆ పదంలో ఆప్యా యత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం, ఇంకా ఎన్నోన్నో... ఎంత చెప్పినా తక్కవే... మాటలకు అందనిది అమ్మ ప్రేమ అని ఆర్.కేస్ వీక్ష ద స్కూల్ సంస్థ డైరెక్టర్ ఆర్కే విమలారెడ్డి తెలిపారు. స్థానిక బైరాగిపట్టెడ ఆర్.కేస్ వీక్ష ద స్కూల్ నందు శనివారం ఉదయం మాతృదినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం తల్లికి వందనం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కేస్ వీక్ష ద స్కూల్ అధినేత డాక్టర్ తాతిరెడ్డి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మే బ్రహ్మను సృష్టించింది, అమ్మ లేనిదే బ్రహ్మ ఎక్కడి నుంచి పుట్టాడు? మన భారతీయ సమాజం సైతం మాతృదేవోభవ, పితృదేవోభవ అంటూ అమ్మకే అగ్రతాంబూలం ఇచ్చింది. ఏ దేశంలోనైనా సంస్కృతాలు మారవచ్చు. కానీ అమ్మ ప్రేమ మారదు అని తెలిపారు. అమ్మ లాలి పాటకు మించిన సంగీత విద్వాంసుడు, అమ్మలా పాడి నిద్ర పుచ్చగల సంగీత కళాకారుడు లేడు. అందుకే అమ్మ సంగీత కళానిధి. సంగీత, సాహిత్యపరంగా మాధుర్య పరంగా అమ్మ లాలిపాటకు మించిన పాట లేనే లేదు అని అన్నమయ్య నృత్య కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లులకు పాద పూజలు చేసి, తల్లి ఆశీర్వచనం తీసుకున్నారు. భూమాత అంత సహనంతో తల్లులందరూ తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పుష్ప, కల్పన, నదియ, ప్రేమావతి, అరుణ, అనూష, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసమూర్తి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడవబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనారోగ్య సమ స్యల వలన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దీవి శ్రీనివాస మూర్తి కుటుంబానికి ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరా మిరెడ్డి, హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో 20వేల రూపాయల నగదు,5వేల రూపాయలు విలవ చేసే ఫలసరుక ులు,కూరగాయలను అర్చక సంఘం నాయకులు, గ్రామీణ వైద్యులు పరాంకుశం నాగార్జునాచార్యులు, సంస్థ ప్రతినిధి దీవి అనంత బాబు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నాగార్జునాచార్యులు మాట్లాడుతూ 25 వేల రూపా యలను అందజేసి ఆదుకుంటున్న దాతలు వేంకటరామిరెడ్డి, హైమావ తమ్మ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో దీవి విజయలక్ష్మి, నారాయణం సాయి గోపికృష్ణ,గాయత్రి,అభ్యుదయ,మోక్షిత్,షన్విత పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ ముమ్మర ప్రచారం

**విశాలాంధ్ర – పాకాల :** పాకాల మండలంలోని చేన్నుగారిపల్లి గ్రామపంచా యతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ముమ్మరంగా ఎన్నికలప్రచారం నిర్వహించారు . చెన్నుగారి పల్లి గ్రామపంచాయతీ లోని బార్లికొండ బంగ్లా, లక్ష్మీపురం, చెన్ను గారి పల్లె,చెన్ను గారి పల్లి హరిజనవాడ ,మణిపి రెడ్డి పల్లె, మణిపిరెడ్డి పల్లె హరిజనవాడ లలో టిడిపి యువ నాయకులు కొత్తపల్లి గౌతమ్ ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే వృద్ధులకు ,వికలాంగులకు ప్రస్తుతం ఇచ్చే 3000 రూపాయల పెన్షన్ 4000 రూపాయలు పెంచడం జరుగుతుందని, స్త్రీలందరికి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తారన్నారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ను ఉచితంగా అందిస్తారని, చదువుకునే విద్యార్థులకు ఒక్కొక్కరికి 15000 రూపాయల చొప్పున ఇస్తారన్నారు. అలాగే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నేలకు 1500 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివర్తినానిని ఎమ్మెల్యేగా, దగ్గు మళ్ళ ప్రసాదరావు ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సురేష్ కుమార్, మరియు టిడిపి, జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించటమే ధ్యేయం

## - ఏవి రమణమూర్తి

**విశాలాంధ్ర – చంద్రగిరి:** రానున్న సాధారణ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించి అధికారం చేపట్టి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవటమే తమ ధ్యేయమని చంద్రగిరి మండలం ఐతేపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఏవి రమణమూర్తి తెలిపారు. తన వ్యాపారాల పక్కనపెట్టి స్వగ్రామంలోనే తిష్ట వేసిన ఆయన ప్రతిరోజు తన అనుచరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ప్రచారం నిర్వహిస్తూ సొంత నిధులు వెచ్చించి పంచాయతీలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఐతేపల్లి పంచాయితీలో ఏవి రమణమూర్తి ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ఇంటింటి ప్రచారంకు విశేష స్పందన లభించింది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గెలుపు కోసం ఒక్క పిలుపుతో పంచాయితీ ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారానికి పోటెత్తారు. గ్రామంలో ఎటు చూసినా సునామీలా జన ప్రభంజనం కథం తొక్కింది. యువకులు ఉత్సాహం విజయోత్సవాన్ని తలపించింది. ఆప్యాయతను చూపిస్తూ ప్రతి ఇంటా రమణమూర్తికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి అబ్బుర పరిచారు. మీ వెంట మేమున్నాం అంటూ నా పంచాయితీ ప్రజలు భరోసా ఇచ్చారు. ప్రజలు చూపిస్తున్న ఆదారాభిమానాలు, ప్రేమ, ఆప్యాయతలు నా భాద్యతలను మరింత పెంచుతున్నాయని వారి సాధక బాధకాలలో ఎల్లవేళలా అండదండలుగా ఉంటానని రమణమూర్తి తెలిపారు. సోమ వారం జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పులివర్తి నానికి, ఎంపీగా దగ్గుమళ్ళ ప్రసాద్ రావు వరుస నెం2 సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇక విజయోత్సవ సంబరాలకు సంసిద్ధమవటమే ఆలస్యం అని జోశ్యం చెప్పారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు విశ్వనాథం, వెంకటమని, ముని చంద్ర యాదవ్, లతీష్, రవిరావు, ఎవిఆర్ యువసేన, సుబ్రమణ్యం మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తాం: నెలవల విజయశ్రీ

**విశాలాంధ్ర– ఓజిలి:** ప్రజలు అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఎన్డిపి ఉమ్మడి సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి విజయ శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మండలంలో ఓజిలి, మానమాల , కురగొండ తదితర పంచాయతీలలో సార్వత్రిక ఎన్నికలలో భాగంగా విజయ్ శ్రీ సుడిగాలి పర్యటన చేస్తూ వైఎస్ఆర్సిపి పరిపాలన ఎండ కడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి, కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అయిన వరప్రసాద్ ను గెలిపించాలని ఆమె కోరారు, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజల జీవితాలు అంధకారంలో కి వెళ్లిపోయాయని వారి జీవితాలు మారాలంటే చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, బిజెపి నాయకులు నారాయణరెడ్డి లు తెలియజేశారు. అందరూ బాధ్యతగా పనిచేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు , గుస్సం రెడ్డి మధుసూదన్ రెడ్డి, చింతల సరోజినమ్మ , రవి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నిరంజన్, కనుమూరు గోపాల్ రెడ్డి, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి ధనంజయ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాడి వెంకట సుబ్బయ్య, వెంకటేష్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండి

## కన్నావరం హరిబాబు

**విశాలాంధ్ర – శ్రీకాళహస్తి :** ఈనెల 13వ తారీఖున ఎన్నికల సంగ్రామంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు అయినటు వంటి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు మీ యొక్క అమూల్యమైన ఓటును వరుస సంఖ్య 4 సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గాండ్ల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలిపారు తదనంతరం వారు మాట్లాడుతూ నేను ఒక బీసీ వ్యక్తి అయినటువంటి నన్ను ఈ యొక్క పరిపాలనలో నామీద ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి చాలా ఇబ్బంది పెట్టారని అదే కాకుండా బీసీల మీద కూడా దాడులు జరిగాయని తెలిపారు. నాకు గోపాల్ అన్న రాజకీయ బిక్ష పెట్టి రాజకీయంలో నన్ను చేరదీశారని వారి కుమారుడు సుధీర్ రెడ్డి నాకు రాష్ట్ర సాధికార కమిటీల్లో రాష్ట్ర పదవి ఇప్పించి నన్ను గౌరవించడం జరిగిందని సర్వదా ఆ కుటుంబానికి నేను ఎల్లప్పుడూ విధేయ డుగా ఉంటానని ఆ విధంగా నన్ను ఆదరించిన కుటుంబం బొజ్జల కుటుంబం.చల్లని తల్లి మా బృందమ్మ అదేవిధంగా సుధీర్ రెడ్డి గారి సతీమణి రిషితమ్మ ముగ్గురు మన నియోజ కవర్గ అభివృద్ధికి దోహదపడుతారని అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటారని ఈ యొక్క అరాచక ప్రభుత్వాన్ని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.

# మండలంలో స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

**విశాలాంధ్ర – వి.కోట:** పలమనేరు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావలి పవిత్ర మండలంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం సొంత మండలం లోని కొంగాటం పంచాయతీ లోని పలు గ్రామాల్లో తిరిగి తన చిహ్నామైన గన్నా కిసాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## కిరాణా స్టోర్లు బీ2బీ ఈ-కామర్స్ ఆఫర్లను స్వీకరణ

**విశాలాంధ్ర – తిరుపతి :** వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అనుగుణంగా సేవలు, సౌకర్యాలు అందించడంలో కిరాణా యజమానులు రాణిస్తున్నప్పటికీ, సంప్రదాయ వ్యాపార పద్ధతులు కొన్నిసార్లు పురోగతికి ఆటంకం కలిగిస్తాయనీ సంస్థ ప్రతినిధుల ప్రకటనలో తెలిపారు. అదృష్టవశాత్తూ బీ2బీ ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు కిరాణా స్టోర్‌లలో కార్యకలాపాలను క్రమబద్ధీకరిం చడానికి, శక్తివంతమైన పరిష్కారాలను అందిస్తున్నాయన్నారు. కిరాణా స్టోర్‌లకు బీ2బీ ఈ-కామర్స్ అందించే ఆరు ప్రాథమిక ప్రయోజనాలున్నాయన్నారు. షెడ్యూల్ చేయబడిన డెలివరీల కోసం ఎంపికలతో పాటు విలువైన సమయాన్ని ఆదా చేయచ్చన్నారు. సాంప్రదాయకంగా, కిరాణా స్టోర్‌లు పరిమితమైన స్థానిక పంపిణీదారులపై ఆధారపడతాయన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు రియల్ టైమ్ ఇన్వెంటరీ ట్రాకింగ్ టూల్స్ అమ్మకాల డేటా ఆధారంగా ఆటోమేటెడ్ ఇన్వెంటరీ రీఆర్డరింగ్ వంటి విలువైన వనరులను అందిస్తాయను వివరించారు.ఈ ప్లాట్‌ఫారమ్‌లు కిరానా స్టోర్‌లను వారి ఇళ్ల సౌలభ్యం నుండి 24/7 ఆర్డర్‌లను ఇవ్వడానికి వీలు కల్పిస్తాయనీ, ఇంటర్నెట్ కనెక్షన్ మాత్రమే అవసరమన్నారు.

# వల్లిపేడులో ప్రచారం ముగిసిన యుద్ధం

**విశాలాంధ్ర–చిల్లకూరు:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ యద్దల మదుసూదనరెడ్డి శనివారం తమ స్వగ్రామం వల్లిపేడు లో ఎన్నికల ప్రచారం ముగించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుపై ఒక ఓటు గూడూరు అసెంబ్లీ అభ్యర్థి మేరిగ మురళీధర్ కు రెండవ ఓటు తిరుపతి యంపి అభ్యర్థి గురుమూర్తికి వేయాలని కోరారు. చిల్లకూరు మండలంలో నాయకులందరూ కష్టపడి పనిచేసారని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ కి మెజారిటీ వస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. రెవెన్యూ, పోలీసు అధికారులు మరియు ఎన్నికల యంత్రాంగం పర్యవేక్షణలో , అన్ని పార్టీల నాయకులు, ప్రజలు మరియు ఓటర్లు ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ లో పాల్గొని తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను చట్ట సభలకు పంపి ప్రజాస్వామ్య విలువులను కాపాడాలని కోరారు. స్వేచ్ఛ గా పారదర్శకంగా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## బహిరంగ బట్వాడా... పట్టుకునేవారెక్కడ..?

**విశాలాంధ్ర – వి.కోట:** ఎన్నికల వేళ పట్టపగలు ఇంటింటా తాయిలాల బట్వాడా బహిరంగంగా జరుగుతున్నా పట్టించుకునే వారే లేరాయే... నేరుగా ఇంటికెళ్లడం ఎన్ని ఓట్లు ఉన్నాయో అడగటం.. స్లిప్పులు ఇవ్వడం తో పాటు నగదు ఇవ్వడం అంతా చాలా సింపుల్ గా జరిగిపోతోంది. ఎవరైనా వస్తారేమో ఎవరైనా చూస్తారేమో.. అనే భయం ఏమాత్రం లేదాయే... అదే అదునుగా ప్రజలు సైతం ఏమాత్రం తిరస్కరించకుండా మోహమాటం లేకుండా అడిగి తీసుకుంటుండడం గమనార్హం... ఇలా ఐతే దేశ భవిష్యత్తు కు భద్రత ఏమాత్రమో?

## నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటా

**విశాలాంధ్ర - పాలసముద్రం:** నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటానని స్వతంత్ర అభ్యర్థి టి.డి. దేవరాజులు అన్నారు ఆయన శనివారం నాడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి నన్ను గెలిపించండి అని ప్రజలను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలకు న్యాయం జరగాలంటే నిస్వార్థమైన నాయకత్వం అవసరమని అలాంటి మనస్తత్వంతోనే మీ ముందుకు నేను వచ్చానని మీ అమూల్యమైన ఓటు గ్యాస్ సిలిండర్ గుర్తుపై వేసి నన్ను అఖండ మెజార్టీతో నా జీవితాంతం మీకు సేవ చేసుకుంటానని ఆయన అన్నారు.

## మీఇంటి ఆడపడుచును ఆదరించండి

### కంటిపులి కరుణశ్రీ.స్వతంత్ర అభ్యర్థి

**విశాలాంధ్ర-వెదురుకుప్పం:** మీఇంటి ఆడపడుచును ఆదరించాలని జిడినెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి కంటిపులి కరుణశ్రీ కోరారు. శనివారం ఆమె మీడియా మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గ్రామీణ ప్రజల సమస్యలు తెలుకుని పరిష్కారం చూపిస్తూ ప్రజల మన్ననలు పొందిన వారికే ఎమ్మెల్యే గా అభివృద్ధి చేసే అనుభవం ఉంటుందని సుపరిపాలన అందించ గలుగుతామని అన్నారు. ఆదిశగా తనకు ఎంతో అనుభవం ఉందని అన్నారు.కొందరు వారసత్వ రాజకీయాలతో ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేస్తున్నారని అన్నారు.అభివృద్ధి ని మరచి,డబ్బు,మంది మార్బలం తో అధికారమే పరమావధిగా కొందరు ప్రబుద్ధులు ప్రజల్ని ఓట్లకోసం మభ్యపెడుతున్నారని అన్నారు.రాజకీయాల్లో నీతికి నిజాయితీకి తన తండ్రి,మామగారు నిలువుటద్దం గా ఉన్న నేపథ్యం ఉందన్నారు.అలాంటి వారసత్వం తోనే తాను రాజకీయాల్లోకి వచ్చి కార్వేటినగరం మండలంలో సర్పంచ్ గా సేవలు అందిస్తున్నామని చెప్పారు.ప్రజాభీష్టం మేరకు జీడి నెల్లూరు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేయుచున్నానని అన్నారు. ఈనెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వరుస నెంబరు 8,చెప్పులు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా అసెంబ్లీ పంపాలని నియోజకవర్గ ప్రజానీకాన్ని ప్రాధేయపడ్డారు.నోట్లకు ఓటు ప్రజాస్వామ్యానికి తూట్లు అని ప్రలోభాలకు లొంగకుండా నిరంతరం ప్రజాసేవలో వుండే తమను ఓటు రూపం లో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందేవిధంగా పాలన అందిస్తానని అన్నారు.ప్రతిఒక్కరు అలోచించి నీతికి నిజాయితీ పట్టం గట్టాలని అభ్యర్థించారు.

## అవకాశం ఇవ్వండి

### అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం

**విశాలాంధ్ర-వెంకటగిరి :** నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి అభివృద్ధి అభిమానంగా ఇప్పటివరకు ఎంతో చేసిందని, తనను ఆదరించి అవకాశం ఇస్తే వెంకటగిరి రూపురేఖలు మార్చేలా అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తానని వైయస్సార్సీపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆయన నివాసంలోని ఎన్ జె ఆర్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరి కొన్ని గంటల్లో జరగబోవు ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీకి ఏకపక్షంగా పట్టం కట్టబోతున్నారని, సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి విశాఖలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం తథ్యమని చెప్పారు.అభివృద్ధి ప్రణాళికను కాపీ కొట్టిన టిడిపి అభ్యర్థి..సంక్షేమ పథకాలను చంద్రబాబు కాపీ కొట్టిన చందంగా తన అభివృద్ధి ప్రణాళికను టిడిపి అభ్యర్థి కాపీ కొట్టి తన మేనిఫెస్టోలో పొందపరచడం ఓ పక్క సంతోషంగా ఉన్నా... పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన టిడిపి అభ్యర్థి నియోజకవర్గానికి ఏమీ చేయలేక కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ను తన గొప్పగా చెప్పుకోవడం ఏమిటి అన్నారు. టిడిపి రాష్ట్ర మేనిఫెస్టోలో పొందపరచిన అంశాలను తన మేనిఫెస్టో ఒక విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## భూమనా...! అక్షరం పై కక్ష ఎందుకు..?

### -ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రసాద్

**విశాలాంధ్ర-తిరుపతి:** భూమన గారూ..! అక్షరంపై మీకు కక్ష ఎందుకో అర్థం కావడం లేదు. ఎన్నికల వేళ నిష్పక్షపాతంగా వార్తలు రాస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని బహిరంగ ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయం...? నిజంగా ఆంధ్రజ్యోతి రీజనల్ ఇన్ ఛార్జి ఉమామహేశ్వరరావు, స్టాఫ్ రిపోర్టరు నరేంద్ర తప్పు చేసి ఉంటే ఐదేళ్లుగా అధికారంలో ఉన్న మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అభినయ్ ఓడి పోతాడనే భయంతో మీరు ఈ ఆరోపణలు చేస్తున్నారని మేము భావించాల్సి వస్తుందని" ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి పత్రికా వ్యవస్థను, మీడియా మిత్రులను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కరుణాకర్ రెడ్డి ఏ స్థాయి నుంచి ఏ స్థాయికి వచ్చారో తిరుపతి నగర వాసులందరికీ తెలుసన్నారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ కాక మునుపు తిరుపతిలో జిరాక్స్ సెంటరు పెట్టుకుని జీవనం సాగించిన విషయం అందరికీ తెలుసన్నారు. అలాంటి వ్యక్తి నేడు రూ.వందల కోట్లకు ఎలా పడగలెత్తాడని డాక్టర్ ప్రసాద్ నిలదీశాడు. అక్షర సైనికులైన ఉమామహేశ్వరరావు, నరేంద్రపై భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో నాలుగో మూలస్తంభమైన పత్రికా వ్యవస్థను కించపరచడమేనని డాక్టర్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. వామపక్ష భావజాలంతో రాజకీయాల్లోకి వచ్చిన కరుణాకర్ రెడ్డి తన స్వార్థం కోసం ఇలా దిగజారి మాట్లాడటం చాలా బాధాకరమన్నారు. భూమన ఇకనైనా ఉమామహేశ్వరరావు, నరేంద్రపై చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని ప్రసాద్ డిమాండు చేశారు. లేదంటే కరుణాకర్ రెడ్డి కి అక్షరం శక్తి ఏమిటో చూడాల్సి వస్తుందని డాక్టర్ ప్రసాద్ హెచ్చరించారు.

## థామస్ ఆడబిడ్డల అండాశయాలతో వ్యాపారం చేసే ఒక బ్రోకర్

**-థామస్ నువ్వు డాక్టర్ ఎలా అయ్యావు.. నీకు అర్హత ఉందా -డాక్టర్ రమ్యాను చంపింది నువ్వు కాదా...?**
**-నీవు డాక్టర్ అని అపిడివిట్లో ఎందుకు పొందు పరచలేదు..? -థామస్‌పై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం**

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ ఆడబిడ్డల అండాశయాలతో వ్యాపారం చేసే ఒక బ్రోకరని, పేదల రక్తాన్ని పీల్చి, దనవంతుడైన ఒక రాక్షసుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పుత్తూరు సాక్షి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక థామస్ నాపై బురద చల్లేందుకు పొదిరికుప్పం గ్రామాన్ని నేను కాల్చినట్లు చెబుతున్నావు, అయితే 1983 నాటికి నీ వయస్సు ఎంత, నా స్వగ్రామం పొదిరికుప్పం గ్రామాన్ని కాల్చుకోవాల్సిన అవసరం నాకు ఏముందని థామస్ వైఖరిపై డిప్యూటీ సీఎం నిప్పులు చెరిగారు. థామస్ నీజ జీవితం ఇక్కడి ఎవ్వరికి తెలియదనుకోకు. నీవు డాక్టర్ ఎలా అయ్యావు. డాక్టర్ అని చెప్పుకోవడానికి నీకు అర్హత ఉందా..? అని ప్రశ్నించారు. నీ స్వలాభం కోసం గైనికాల్జిస్టు డాక్టర్ రమ్యను అతి దారుణంగా చంపింది నీవు కాదా అని ప్రశ్నించారు. నువ్వు ఒక యంబ్రోలజిస్టు మాత్రమే, కానీ మునస్వామి అనే పేరును కప్పి పెట్టి తమినాడు .విదేశీలను ఏమార్చడానికి మేక వన్నెపులిలా గొప్ప శాస్త్ర వేత పేరును అంటగట్టుకుని డాక్టర్గా నిలువున దోపిడీ చేసే వాడు నన్ను నా కుటుంబాన్ని విమర్శించడమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీవు నిజమైన డాక్టర్ అయితే ఎన్నికల అధికారికి సమర్పించి అపిడివిట్లో ఎందుకు డాక్టరని ఇవ్వలేక పోయావు, నీవు నకిలీ డాక్టర్గా ప్రజలను మోసం చేయడం ప్రజలందరికీ తెలుసన్నారు. నీవు సంతానం పేరుతో చేసే మోసానికి నా డ్రైవర్ వేలు సాక్షి అన్నారు. అతని వద్ద ఎంత తీసుకున్నావో మాకు తెలుసన్నారు. అలాగే, నీవు హత్యచేసిన రమ్య కూడా ఒతికే ఉందని, ఆమెను కూడా త్వరలో మీడి యా ముందుకు తీసుకొచ్చి నీ చరిత్ర బట్టబైయలు చేసి. చట్ట పరంగా శిక్ష పడేలా చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. నేను ఎలాంటి నేరం చేయలేదని చర్చిలో ప్రమాణం చేయగలవా అని సవాల్ విసిరారు. అదే విధంగా నేను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని, నిరూపించక పోతే రాజకీయం నుంచి తప్పుకోవడానికి నువ్వు సిద్ధమా అని అన్నారు.థామస్ నీ చరిత్ర విప్పితే నీ అవినీతి చదళ్లుపుట్టల బయటకు వస్తున్నాయని, అది కూడా త్వరలోనే ప్రజలకు ముందు ఉంచి నీకు సరైన గుణపాఠం నేర్పుతానని హెచ్చరించారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించండి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**విశాలాంధ్ర- రామచంద్రాపురం :** ఈవీఎం లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను వరుస నంబర్ - 1, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను వరుస సంఖ్య - 4 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని చంద్రగిరి వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభ్యర్థించారు శనివారం మండలంలోని కుప్పం బాదూరు లో ఎన్నికల ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకు నా జీవితం అంకితం చేస్తా నియోజకవర్గంలో ఎవరికి ఏకష్టం వచ్చినా.. పండుగ వచ్చినా.. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటున్నాం.. అందుబాటులో ఉంటున్నామన్నారు.రాష్ట్రంలోనే చంద్రగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారు ప్రభుత్వ పథకాలే కాదు.. వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు రామచంద్రాపురం మండలం కుప్పంబాదూరులో జరిగిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సమావేశానికి తరలివచ్చిన అశేష ప్రజానీకం తరలివచ్చారు ప్రజల మధ్య నడుస్తూ.. అభివాదం చేస్తూ ముందుకు సాగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భుజాలపై ఎత్తుకొని అభిమానాన్ని పార్టీ శ్రేణులు చాటుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు.. అన్ని విధాల అండగా ఉంటా.. మీ బిడ్డగా ఆదరించండి..ఈవీఎం లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను వరుస నంబర్ - 1, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను వరుస సంఖ్య - 4 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు.. ప్రజలే నా కుటుంబం.. ప్రజాసేవకు నా జీవితం అంకితం మన్నారు రాష్ట్రంలోనే చంద్రగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారుప్రభుత్వ పథకాలే కాదు.. వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం.. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు..చంద్రగిరి నియోజకవర్గంలో సైనికుల్లా పనిచేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అంటూ హామీ ఇచ్చారు. మండలంలో ప్రజలు చూపుతున్న ఆదరణ మే 13వ తేదీన జరిగే పోలింగ్ ఫలితాల నిదర్శనంగా నిలుస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ఏవి బ్రహ్మానందం రెడ్డి ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,వల్లేటి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, మురుగయ్య, గిరిధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు,జ్యోతి, కవిత, సెంథిల్ కుమార్,భీకిరెడ్డి, గోపి నాథ్ చౌదరి, గణపతి రెడ్డి, గోవర్ధన్ యాదవ్, భాస్కర్ యాదవ్, లావణ్య చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి,యం లోకనాథ్, కొట్టె వేణునాథ రెడ్డి, మధు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీ, బిజెపి సంయుక్త ప్రచారం

**విశాలాంధ్ర-చిల్లకూరు:** మండల పరిదిలో తెలుగుదేశం మరియు భారతీయ జనతాపార్టీ లు సంయుక్తంగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తు పై వేసి యయల్ ఏగా పాశం సునీల్ కుమార్ ను , మరో ఓటు కమలం గుర్తు పై వేసి తిరుపతి యంపి గా వెలగపల్లి వరప్రసాద్ రావును గెలిపించాలని కోరారు. జడ్పీటిసి మన్నెం శీనయ్య, టిడిపి నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు అలకుంట సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు యారం వెంకటసుబ్బయ్య, మాజీ యంపిటిసి బూతు సుబ్రమణ్యం, బత్తల నాగరాజు, అన్నంరెడ్డి కిరణ్ తదితరులు ఎన్నికల ప్రచారం విజయవంతం గా

## మెరుగైన అభివృద్ధి చేస్తాం :శివశంకర్

**విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి :** ఎమ్మెల్యేగా తాను గెలుపొందితే పలమనేరు నియోజక వర్గాన్ని మెరుగైన స్థాయిలో అభివృద్ధి చేస్తానని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్ హామీ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి స్థానిక చెక్పోస్ట్ వద్ద నుండి బాట గంగమ్మ ఆలయం వరకు ర్యాలీ జరిగిందిఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు అనుకొన్న స్థాయిలో నియోజకవర్గ సమస్యలను పరిష్కరించలేదని తమ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పలమనేరు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారుబై డ్డిపల్లి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, రమణప్ప ,బై రెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బి ధనంజయ గౌడు, రామప్ప, మరియు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : టిడిపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డి నియమితులయ్యారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి గత 32 సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ హోదాలలో అనుబంధ విభాగాల్లో పనిచేసి నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రతిపక్షంలోనూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు, పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం పనిచేస్తున్న, ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న నాకు అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడుకి, ప్రముఖ సినీ నటులు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్‌కి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకి, జోన్ ఫోర్ పరిశీలకులు రాంగోపాల్ రెడ్డి కి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చంద్రన్నకే సాధ్యం

### : కోట చంద్రశేఖర్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే సాధ్యమని నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు.ఆయన శనివారం చివరి రోజు కావడంతో జోరుగా ప్రచారం నిర్వహించారు. భారతీయ సమాజంలో ప్రత్యేక స్థానం కలిగిన వెనుకబడిన కులంగా గుర్తింపబడిన నాయి బ్రాహ్మణుల సాధికారత చంద్రన్నకే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన బిసి డిక్లరేషన్ లో నాయి బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీ లను వివరిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని నాయి బ్రాహ్మణులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి బలపరచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించమని పట్టణంలోని నాయి బ్రాహ్మణులను కలిసి విజ్ఞప్తి చేశారు.

## ఎన్డీయే కూటమి భారీ స్కూటర్ ప్రదర్శన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శనివారం శ్రీకాళహస్తిలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ప్రదర్శన నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని మిట్టకండ్రిగ వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన ఏపీసీడ్స్ కూడలి, బీపీ అగ్రహారం కూడలి, రామసేతు, నెహ్రూవీధి, పెళ్లిమండపం, పాతబస్టాండు మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సాగింది. ఈ ప్రదర్శనలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన వందలాది మంది పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఎస్సీవీనాయుడు, కోలా ఆనంద్, కొట్టె సాయి తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనలో అందరూ బాధితులే

## ప్రైవేటు సేవలో తరిస్తున్న శ్రీకాళహస్తి దేవస్థానం సిబ్బంది

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : "నవ్వి పోదురు మాకేటి సిగ్గు.. తిట్టి పోదురు గాక మాకేటి ఎగ్గు" లాగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం వారి నిర్ణయాలు వింతగా, విచిత్రంగా ఉన్నాయి. ప్రైవేట్ వారు కోరుకున్న స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి స్థలాలను అప్పణంగా అప్పగిస్తున్నారు. దేవస్థానం దుకాణానికి దిక్కు ముక్కు లేని స్థలం కేటాయించారు. ప్రైవేటు సేవలో తరించి సొంత లాభం చూసుకుంటున్న కొందరు అధికారులు, దేవస్థానం ఆదాయం గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రైవేటు వ్యక్తులు కోరుకున్న విధంగా దక్షిణ గోపురం సమీపంలో సుపథం మండ పంలో దుకాణం ఏర్పాటుకు అనుమతించారు. అంతేగాకుండా గోవులకు పచ్చగడ్డి సరఫరా చేయడాన్ని త్యాగం చేసిన దేవస్థానం ప్రైవేట్ గడ్డి విక్ర యానికి కూడా అక్కడే స్థలాన్ని కేటాయించడం జరిగింది. దేవస్థానం తర పున కూడా ఒక స్టాల్ ను ఏర్పాటు చేయడానికి అధికారులు ఆలస్యంగా నైనా నిర్ణయం తీసుకున్నారు. అయితే భక్తుల రద్దీ ఉన్న ప్రాంతంలో కాకుండా ఆలయ పరిపాలన భవనానికి వెళ్లే ప్రధాన గేటుకు పక్కన, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగే ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఏదో ఒక చోట ఏర్పాటు చేశారని అనుకున్నా ఆ దుకాణంలో క్యాలెండర్లు, ఫోటోలు మాత్రమే ఉన్నాయి. వీటిని కొనుగోలు చేయడానికి భక్తులు ఆసక్తి చూపడం లేదు. ప్రైవేట్ వారికి అవసరమైన స్థలంలో దుకాణం ఏర్పాటుకు సహకరించిన అధికారులు దేవస్థానం స్టాల్ ను సరైన ప్రాంతంలో ఏర్పాటు చేయడంలో, సరుకులు పెట్టడంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం తెదేపాను గెలిపించండి

విశాలాంధ్ర-పాకాల : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రజలందరికీ సంక్షేమపథకాలు అందుతాయని టిడిపి సీనియర్ నాయకులు ఢిల్లీ హరినాథ్ తెలిపారు. శనివారం పాకాల మండలంలోని దామలచెరువులో హరినాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే లబ్ధి వివరించారు.రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన పోవాలంటే తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు, పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. దామలచెరువులో గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయిస్తానని నాని హామీ ఇచ్చారని దీనివలన దామల చేరువు పరిసర ప్రాంతాల్లోని వారికి ఉపాధి కలుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో బీసీ, ఎస్సీ లకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వటం,స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు,సంవత్సరానికి మూడు సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు,3000 రూపాయలు నిరుద్యోగ భృతి,అన్నదాత పథకం కిందప్రతి రైతుకు 20,000 వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందనితెలిపారు. సోమవారం జరిగనున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా , దగ్గు మల్ల ప్రసాద్ రావు ను ఎంపీగా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే గెలుపుకు పునాది

### వైఎస్ఆర్సిపి అభ్యర్థి రాజేష్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : ఎన్నికల గడువు ముగిసింది రాజకీయ పార్టీలు ప్రచార వేగాన్ని ముమ్మరంగా సాగుతున్నాయి. మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గం జే సి ఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నూకతోట రాజేష్ బహిరంగ ర్యాలీ నిర్వహించారు, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు, మండల కేంద్రంలోని గ్రామంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు, సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ గెలవాలి. అంటే మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కొనసాగించాలంటే ముఖ్యమంత్రి చేయాలని కోరారు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి గడపకు చేరాయని వెల్లడించారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన నవరత్నాల లాంటి సంక్షేమ పథకాల ద్వారా మరి పెద్ద ఎత్తున లబ్ధి చేకూరే విధంగా మేనిఫెస్టో విడుదల చేశారని వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతి గడపకు జగనన్న పథకాలు చేరాయన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నేడు నాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా సాధికారతో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన రెండో విడత సంక్షేమ పథకాలు జనరంచికంగా నేను మీ వాడిని నన్ను, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని, మీ అమూల్యమైన ఓటుతో 13వ తేదీ వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి ముని కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, గోపాల్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,అందేన భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె ఎం రాజా, మునిరత్నం నాయుడు, యాచమనేని వెంకటేశ్వర నాయుడు, జయ చంద్ర నాయుడు, ప్రసాద్ పాల్, మాజీ సర్పంచ్ జి గురవయ్య, ఇమామ్ భాష, పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.

## మోహిత్ రెడ్డి బహిరంగ సమావేశానికి బ్రహ్మరథం

విశాలాంధ్ర – చంద్రగిరి: శనివారంతో ప్రచార పర్వం ముగియనున్న నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. చంద్రగిరి బస్టాండ్ ఫోటోలు వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకునేందుకు సిద్ధమా అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. సమర్ధవంతమైన పాలన, పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఓ వైపు, చెవిరెడ్డి సంక్షేమం మరో వైపు చంద్రగిరి ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అభివృద్ధి మా అభిమతంగా భావించి సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేశామన్నారు. మండలంలో పంచాయతీల మరింత అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అన్నారు. బహిరంగ సభకు తరలివచ్చిన మహిళలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కరచా లనం చేసేందుకు పోటీ పడ్డారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గజ మాలతో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. తప్పక ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చంద్రగిరి గడ్డ వైఎస్ఆర్సీపీ అడ్డాగా చాటిచెప్పాలని ప్రజలకు మరో మారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర – దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని తల్లంపాడు టోల్ గేటు సమీపంలో, అండర్ బ్రిడ్జి దగ్గర, 87/22-26ల మధ్య, దిగువ రైలు మార్గంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడికి సుమారు 65 నుండి 70 సంవత్సరములు లోపు వయసు కలిగి ఉంటుంది.మృతి దేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.అనంతరం సూళ్లూరుపేట రైల్వే పోలీసులు కొండపనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇండియా కూటమిదే విజయం

### దుగరాజపట్నం పోర్టు నిర్మాణం నా బాధ్యత : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతామోహన్

**విశాలాంధ్ర - గూడూరు :** కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే దుగారాజ పట్టణం పోర్టు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతామోహన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైసీపీ పార్టీలకు ప్రజాదరణ తగ్గిపోయిందన్నారు. ప్రజల మార్పు కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. గెలిచిన వెంటనే దుగరాజ పట్టణం పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పోర్టు నిర్మాణం జరిగితే గూడూరు పట్టణం మహానగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. లక్షలాది ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. ప్రతి మహిళనూ లక్షాధికారి చేస్తామన్నారు. ఈ ప్రచారంలో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి యూ. రామకృష్ణారావు నాయకులు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చా!

### - బీసీవై పార్టీ అధినేత బి.రామచంద్ర యాదవ్

**విశాలాంధ్ర - పుంగనూరు:** బీసీవై పార్టీ అధినేత బి.రామ చంద్ర యాదవ్ శనివారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా పుంగనూరు పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై నుండి రొంపిచర్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహణలో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కిందట పుంగనూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా దుర్మార్గాలు దౌర్జన్యాలు అవినీతి పాలన అంతం చేయడం కోసం ప్రజా జీవనంలోకి వచ్చి రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు నాకు రాజకీయంగా మద్దతు ఇస్తాం అన్న పార్టీలు చివరి నిమిషంలో ఎలాంటి మద్దతు ఇవ్వకపోవడంతో ఒక రాజకీయ పార్టీ బీసీవై పార్టీని స్థాపించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న రౌడీయిజం గూండాయిజం అవనీతి పాలనపై ఎప్పటికప్పుడు పోరాటం చేయడం జరిగిందన్నారు నియోజవర్గంలో ప్రజల నుండి నాకు మద్దతు రావడంతో వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నన్ను టార్గెట్ చేస్తూ నాపై అక్రమ కేసులు పెట్టడం దూషించడం నా ఇంటిపై దాడి చేయడం నా నాయకులు నా కార్యకర్తలపై అక్రమ కేసులు ఎస్సీ ఎస్టీ హత్యాయత్నం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు అయినా కూడా భయపడేది లేకుండా ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగిందన్నారు అందులో భాగంగా 2024 మే 13న జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమై ఏప్రిల్ 25న నామినేషన్ వేయడం జరిగిందన్నారు నామినేషన్ వేసినప్పుడు ప్రజలు నుండి నాకు వచ్చిన స్పందన చూసి ఓర్వ లేక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతిరోజు ఏదో ఒక రూపంలో అక్రమ కేసులు పెట్టించడం జరిగిందన్నారు అంతేగాక నాలుగు రోజులు పాటు నియోజకవర్గంలో ప్రచారం చేయగా ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక సదుం మండలంలో మా నాయకుల పై నాపై రాళ్లతో దాడి చేసి దాదాపు 15 వాహనాలను మంత్రి అనుచరులు ధ్వంసం చేయడం జరిగిందన్నారు మాపై దాడి చేసి మా వాహనాలు ధ్వంసం చేసిన వారిని వదిలేసి పోలీసులు మాత్రం మాపై అత్యాయత్నం కేసులు పెట్టి మా నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులు పెట్టడం జరిగిందన్నారు నన్ను ఒంటరి వాడిని చేయడంతో పాటు మ కార్యకర్తలను చల్లా చదరం చేయడం జరిగింది మొన్నటికి మొన్న మా ఇంటి లో ఆడవాళ్లు పిల్లలు ఉంటే ఇంటి ముందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు కొందరు వెళ్లి డ్రమ్స్ కొట్టి డాన్సులు చేసి నన్ను అవమానపరచడం జరిగింది అయినాను నియోజవర్గ అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమం కోసం దోపిడీ దౌర్జన్యం అవినీతిని సాగనంపడం కోసం పోటీ చేయడం జరుగుతుందని చెరుకు గుర్తుపై ప్రజలు ముందుకు వచ్చి ఓటు వేయాలని కోరుతున్నాం అన్నారు.

# సంపాదన కోసమే చెవిరెడ్డి కుటుంబానికి పదవులు

### 10 ఏళ్లుగా అభివృద్ధి జాడలేని చంద్రగిరి - సైకిల్ గుర్తుకు ఓటు వేసి ప్రజాస్వామ్యన్ని పరిరక్షించండి

### ప్రచార ముగింపు సమావేశంలో "పులివర్తి నాని" ధ్వజం

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనలో అందరూ బాధితులే అని,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ ఒక్క సామాజిక వర్గానికి న్యాయం చేయలేకపోయారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ధ్వజమెత్తారు.ప్రచార ముగింపు సభను చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నానికి ఘన స్వాగతం లభించింది. చివరి సమావేశానికి ప్రజలు పోటెత్తారు. వీధులంతా పసుపు తోరణాలు, జెండాలతో నిండిపోయింది. బాణా సంచా, డప్పుల మోతతో యువకులు హోరెత్తించారు. అనంతరం ప్రచార రథం నుంచి పులివర్తి నాని ప్రసంగించారు. చివరి సమావేశానికి కూడా ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గిన కొందరు అధికారులు కోరిన సమయాన్ని కేటాయించలేక పోయారని మండిపడ్డారు. జూన్ 4 తర్వాత అందరి లెక్కలు సరిచేస్తానని హెచ్చరించారు.కేవలం సంపాదన కోసమే చెవిరెడ్డి అతని కుటుంబ సభ్యులకు పదవులు కావాలని విమర్శించారు. 10 ఏళ్ల ఎమ్మెల్యేగా కొనసాగిన చెవిరెడ్డి చంద్రగిరికి ఒక్క పరిశ్రమైనా తెచ్చారా? ఒక్క ఉద్యోగైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. 4 పదవులు అడ్డం పెట్టుకొని 5వేల కోట్లు సంపాదించి పక్కా జిల్లాకు మక్కాం మార్చారని అన్నారు. ఇప్పుడు కొడుకు గెలిపించాలని కోరడం సిగ్గు చేటన్నారు. చంద్రగిరిలో సహజ సంపదైన ఎర్రచందనం, ఇసుక, మట్టి దోచేయడమే కాకుండా మఠం, ప్రభుత్వ భూములు కబ్జా చేశారని ఆరోపించారు.6మండలాల్లో గంజాయి ఏరులై పారుతుందని దుయ్యబట్టారు. మరో అవకాశం ఇస్తే కొత్తగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా సొంత భూములు కూడా దర్జాగా కాజేస్తారని విమర్శించారు. చిన్నగొట్టిగల్లు,యర్రావారిపాళెం మండలాల అభివృద్ధి బాధ్యతగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఏ సమస్య తలెత్తినా, అభివృద్ధి పనులు చేపట్టాలన్న స్థానిక నేతలు, గ్రామ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు.రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో వారంలో ఒక రోజు హాజరవుతానని పేర్కొన్నారు.ప్రలోభాలకు, దౌర్జన్యాలకు,తాయిలాలకు లోను కాకుండా భవిష్యత్తు కోసం వరుస నెం2 సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని అభ్యర్థించారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో కాపీలు దగ్ధం...భాకరాపేటలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో కాపీలు దగ్ధం చేశారు.చిన్న సన్నకారు రైతులు,నిరక్షరాస్యులు ఈ చట్టం ద్వారా తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు.సొంత భూములకు రక్షణ లేకుండా పోతుందన్నారు.పాస్ పుస్తకాలపై కూడా జగన్ బొమ్మలే ఉంటాయని చెప్పారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దపైనే చేస్తారని స్పష్టం చేశారు.

# పేదవారికి పెత్తం దారునికి మధ్య పోటీ సార్వత్రిక ఎన్నికలు

### - తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు నియోజకవర్గంలో అక్రమంగా సంపాదించిన డబ్బులను ఓట్ల కోసం వేల రూపాయలను వైకాపా పంపిణీ చేస్తోందని ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశింసునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ పేదవారికి, పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికలని, ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి మోసపోయారని, మళ్లీ వైకాపాకి అవకాశం ఇచ్చి మోసపోవద్దన్నారు. గూడూరు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు మంచి జరగాలన్నా మీ అందరి మధ్య ఉన్న సునీల్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైకాపా అవినీతి సొమ్మును తీసుకొని పేదవాడైన సునీల్ కుమార్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలందరూ ఆలోచించి, మీరి అందరి మంచి కోరుకునే తనని గెలిపిస్తే ప్రజలందరికీ అండగా ఉండి సేవ చేసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసార త్నం, నాయకులు పులిమి శ్రీనివాసులు, గుండాల భారతి, మల్లికార్జున్ రెడ్డి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రచార పోరు ముగిసింది...

# కురుక్షేత్రంలో గెలుపు ఎవరిది ?

### - నవరత్నాలదా ... సూపర్ సిక్స్‌లదా..

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జరుగుతున్న ఎన్నికల రణరంగంలో భీకరమైన పోరాటం జరుగుతున్నది. ఈ పోరాటంలో గెలుపు ఓటమి లపై ప్రధాన పార్టీల ఇద్దరు అభ్యర్థులు తాడోపేడో తేల్చుకోనున్నారు.ప్రజాక్షేత్రంలో జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధంలో గెలుపు ఎవరిది...? ప్రతి నోట పలుకుతున్న మాటలు.ఎన్నికల సమరానికి ముగింపు దశకు చేరుకున్నది. మైక్ సెట్ గోళ... మూగ పోయింది. డ్రమ్స్ శబ్దం నిశ్శబ్దంగా మారింది. బాణాసంచా కాల్చడానికి సమయం ముగిసింది. పూలు చల్లెవారు ఇంటికి పరిమితమయ్యారు. వీటన్నిటితో సత్యవేడు నియోజకవర్గం విసిగి పోయింది. బలుపు ఎవరితో గెలుపు ఎవరిదో అన్న వాదన ప్రతి దుకాణం లోనూ ప్రతి పనిలోనూ ఆ నోట ఈ నోట పలుకుతున్న మాటలు వెల్లు విరిస్తున్నాయి. ఈ ఎన్నికల యుద్ధంలో ప్రజాదారణ పొందిన వ్యక్తి ఎవరు, ప్రజా చీదరింపుకు నోచుకున్నది ఎవరు... జూన్ 4వ తేదీన తేలిపోతుంది. రాష్ట్రవ్యాప్తంగా మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సర్వ సిద్ధంగా ప్రజలు ఓటు వేయడానికి సంసిద్ధంగా ఉన్నారు.ఏపీలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రచారానికి ఒక్క రోజు మాత్రమే సమయం ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ కూడా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. అభ్యర్థుల గెలుపు కోసం పార్టీల అధినేతలు గట్టిగానే శ్రమిస్తున్నారు. మరోసారి అధికారమే లక్ష్యంగా వైసీపీ అధినేత పావులు కదుపుతున్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడానికి నవరత్నాల పథకాలను ప్రజలకు మ్యానిఫెస్టో ద్వారా ప్రకటించారు. జగన్‌ను గద్దె దించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన , బీజేపీ పార్టీలు జత కట్టాయి. తమదే అధికారం అంటే.. లేదు లేదు మాదే అధికారమని ఇరు పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సత్యవేడు నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం రెడ్లు పెత్తనంలో దళితులకు అన్యాయం జరిగిందంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రచారంలో పెరుగుతున్న ఆదరణలో పైకి అంతా బాగానే ఉన్నప్పటికీ లోలోపల మాత్రం నేతలు గెలుస్తామో లేదో అనే ఆందోళనకు గరవుతున్నారు. జగన్ ఒకవైపు మిగతా ప్రధాన పార్టీలన్నీ మరోవైపు ఉండటంతో ఎన్నికల యుద్ధంలో వైసీపీ గెలుస్తుందా..? అనే చర్చ జరుగుతోంది. వైసీపీకి గట్టి పోటీ ఇచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూటమి వదులుకోకపోవడం లేదు. ఇరు పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించాయి. జగన్ ప్రకటించిన మ్యానిఫెస్టో కంటే కూటమి మేనిఫెస్టో అద్భు తంగా ఉన్నా ఆ మేనిఫెస్టో అమలు చేస్తారా లేదా అనుమానం వ్యక్తం అవుతో ంది. వైఎస్ఆర్సీపి పార్టీ అభ్యర్థి నూక తోట రాజేష్ అతనికి వస్తున్న ఆదరణతో నూతన బలాన్ని పొందుకొని స్థానికేతురు డైనప్పటికీ, ప్రతి గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలు అతనికి అదనపు ఆదరణ ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. మ్యానిఫేస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ ఐదేళ్లలో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలను ఇచ్చామన్నారు ఈ 59 నెలల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మార్పును తీసుకువచ్చామని ప్రజలకు తెలుపుతున్నారు. దీంతో మోసపూరితమైన మ్యానిఫెస్టో ప్రజలు నమ్మరంటు ప్రచారం చేసుకుంటూ ఇంటింటా ప్రచారంలో వివరిస్తున్నారు.ఏ మేనిఫెస్టోను నమ్ముతున్నారో చెప్పలేని పరిస్థితి. ఈసారి జరిగే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. భార్యాభర్తలు ఒకే పార్టీకి ఓటు వేసే అవకాశంం తక్కువగా ఉందని సమాచారం అందుతోంది.మహిళల్లో ఎక్కువ

మంది జగన్‌కే మద్దతు ఇస్తుండటం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని జగన్ లెక్కలతో సహా చెబుతున్న పరిస్థితి. చంద్ర బాబు చెప్పిన సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని వైసీపీ చెబుతోంది.ఇది రాష్ట్ర బడ్జెట్ కంటే చాలా ఎక్కువని ఈ పథకాలను ఎలా అమలు చేయగలుగుతారని కూటమిని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు ఈ పథకాలు ఎలా అమలు చేస్తారో ఇప్పటికీ చెప్పడం లేదు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు సంపద సృష్టించడం అనేది కలే అని రాజకీయ విశ్లేషకులు సైతం చెబుతున్నారు. నా పాలన చూసి ఓటు వేయమని జగన్ ప్రజలను అడుగుతుంటే..చంద్రబాబు మాత్రం తన గత పాలన చూసి ఓట్లు వేయండి అని చెప్పే సాహసం చేయలేక పోతున్నారు. అయితే చంద్రబాబుతో పవన్,బీజేపీలు జత కట్టడంతో లెక్కలు మారిపోతు న్నాయి. అయితే ఈ ఎన్నికలు పోటాపోటీ అనేలా పరిస్థితులు ఉండబోతు న్నా యని అనేది మాత్రం సుస్పష్టంగ కనబడుతున్నది.ఇటువంటి తరుణంలో చంద్ర బాబు, జగన్‌లో ఎవరికి ముఖ్యమంత్రి అధికారం పీఠం దక్కుతుందో చూడాలి. సత్యవేడు నియోజకవర్గం లో స్థానికుడైన ఆదిమూలం స్థానికేతురుడైన నూక తోట రాజేష్ ఎన్నికల ప్రచారంలో వారి బలా బళాలు తేల్చుకుంటూ ప్రజల మధ్య తిరుగుతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు (వార్ వన్ సైడ్) అంటున్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు దేవుడు మా పక్షాన ఉన్నాడు కాబట్టి గెలుపు మాదే అంటూ ముందుకు వెళ్తున్నారు, ఎన్నికల యుద్ధంలో గెలుపు ఓటమి దైవాదినం . జయం అపజయం దైవ నిర్ణయం బట్టి తీర్పు ఉంటుంది. ఎన్నికల వరులు దిగిన అభ్యర్థులు ప్రచారంలో అలసిన శరీరాలతో నిద్రాహారాలు మాని, మాసిన గడ్డం. చెదిరినజుట్టు, నలిగిన బట్టలు తో ప్రజల మధ్య సంచరించిన వీరికి ఆలసిసొలసినదేహాలకు, ప్రచారానికి స్వస్తి పలుకుతున్నారు.